
# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు..




**ఇబ్రహీంపట్నం - నేటి ప్రభాత సూర్య :**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం లోని శాస్త్ర గార్డెన్ లో ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధికి సంబంధించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై కార్డులు పంపించేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు.అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం కృషి చేస్తోందని, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి..కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, తహసిల్దార్ సునీత మునిసిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానసా దేవి ఆలయానికి రెండు తులాల బంగారం విరాళం



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**
మండలంలోని కాసింపేట సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వయంభు మానసా దేవి ఆలయానికి చొక్కారావు పల్లి గ్రామానికి చెందిన గుండ్రెడ్డి తిరుమల రవీందర్ రెడ్డి దంపతులు బుధవారం రెండు తులాల బంగారాన్ని విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వీరు గతంలో మూడు తులాల బంగారంతో పాటు లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాల తో పాటు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.